నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ- బాలానగర్



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి రాజాపూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డికి శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డికి ఉత్తమ సేవా పురస్కార్ అవార్డును అందజేశారు.తనకు సహకరించిన తోటి సిబ్బంది ప్రజా ప్రతినిధులు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంపత్‌కు అభినందనలు

నవతెలంగాణ- తాడురు



క్రమశిక్షణ ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తాయి అందులో భాగంగా 75వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో హెూం గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న పుట్టపాగ సంపత్ కుమార్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస అవార్డు అందుకోవడం అభినందనీయమని పెద్దకొత్తపల్లి మండల్ జొన్నలగూడ గ్రామస్తులు ప్రశం సించారు. ఇంకా ఎంతో క్రమశిక్షణతో విధు లు నిర్వ హించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి స్తున్నట్లు కుటుంబ సభ్యులు గడ్డం బంగారయ్య పుట్టపాగ జనతా, రమేష్, బాలు, ఈశ్వర్, తదితరులు సంపత్ ని ప్రశంసించారు.

ఘనంగా గణతంత్ర పండుగ

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్లు,ప్రజా ప్రతినిధులు
- ప్రభుత్వ , ప్రైవేట్, ఆయా కార్యాలయాలపై జెండావిష్కరణలు
- ఉపాధ్యాయులకు,అధికారులకు,ఉత్తమ అవార్డులందజేత

సంక్షేమంలో
సరికొత్త అధ్యాయం మొదలుపెట్టాం.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర కాలంలో యువత నిర్వీర్యం అయింది. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు పక్క దారిపట్టాయి. సాగునీటి ప్రాజెక్టులు కుంగి పోతున్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాల తో పోటీపడేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. ఉద్యమకాంక్షను నెరవేర్చడానికి ఆరు గ్యారెం టీలను అమలు చేస్తామని నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ నారాయణపేట, వనపర్తి ,గద్వాల, జిల్లా కలెక్టర్లు ఉద్ఘాటించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణలో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కలెక్టర్లు అన్నారు. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్,మహబూబ్‌నగర్,గద్వాల ,వనపర్తి, నారాయణపేటలోని పట్టణాలల్లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్స వానికి నిర్వహించి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. పోలీసుల గౌరవ వంద నాన్ని కలెక్టర్లు స్వీకరించారు.
నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



మహబూబ్ నగర్‌లో..

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజలు హక్కులను ఉపయోగించుకొని బాధ్యతను విస్మరించొద్దని జిల్లా కలెక్టర్ రవి గుగులోతు అన్నారు. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మహబూబ్‌నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి వేదికపై ఉండగా జిల్లా ప్రగతి నివేదికపై ప్రసంగించారు. కేంద్రంలో హరిజనవాడలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి తన సొంత డబ్బులతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో గణతంత్రం దినోత్సవం సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బాలానగర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్,జిల్లా ఓబీసీసీఎల్ చైర్మన్ తిరుపతి, నందమూరి దత్తాత్రేయ, వెంకట్‌నాయక్ ,హరి సింగ్‌నాయక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాలానగర్ :మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన 75వగణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ. ప్రైవేట్ కార్యాలయాలపై ఆయా శాఖల యజమానులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పై ఎస్సై శ్రీనివాస్, పశువైద్యాధికారి కార్యాలయంపై వైద్యాధికారి రఘురాం. గ్రామపంచాయతీ కార్యాలయం పై విజయలక్ష్మి తిరుపతి .ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంపై మండల ఉపాధ్యక్షులు ప్రతాప్ .వ్యవసాయ శాఖ కార్యాలయం పై ప్రశాంత్ రెడ్డి. ఈ జి ఎస్ కార్యాలయం పై ఎంపీడీవో కృష్ణా రావు. వెలుగు కార్యాలయం పై ఏపిఎంనాగరాజు ,మండల అభివృద్ధి కార్యాల యం పై ఎంపీపీ కమల. గ్రంథాలయ శాఖ పై లలిత. తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జరుపల కళ్యాణి,మాజీ ఎంపీపీ బి యాదగిరి గౌడ్ .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్. జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి, మోతిగానాపూర్ ప్రతాప్ రెడ్డి. నాయకులు పాల్గొన్నారు.

గండీడ్:మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాల యం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,విశ్వ భారతి జూనియర్ కళాశాల ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. . కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డీవో శంకర్ నాయక్, తహసీల్దార్ నాగలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, కార్యా లయాల సిబ్బంది,కళాశాల సిబ్బంది,పాల్గొన్నారు.



బాలానగర్‌లో...

మహమ్మదాబాద్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రవేట్ పాఠశాలలో ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో తహసీల్దార్ యేసయ్య,ఎస్సై సురేష్,ప్రజా ప్రతి నిధులు, కార్యాలయాల సిబ్బంది,కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్చర్ల:జడ్చర్ల కేంద్రంలోని జీపీ హై స్కూల్ లో నిర్వహించిన గణతంత్ర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడి విద్యార్థులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించి వారిని అభినందించారు..జడ్చర్ల కేంద్రంలోని హై స్కూల్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు హాజరయ్యారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామాలలోని గ్రామపంచాయతీలలో వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలపై గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాలను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయం పైనతహసీల్దార్ రాజు నాయక్ ,ఎంపీడీవో కార్యాల యం పై ఎంపీడీవో సాయి లక్ష్మి, వ్యవసాయ కార్యాలయం పై సిద్ధార్థ, పిఎసిఎస్ కార్యాలయం పై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీల కార్యాలయం సర్పంచులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శశిరేఖ బాలు , ఎంపీపీ సుదర్శన్, వైస్ ఎంపీపీ తిరుపతమ్మ ఎంపీఓ అనురాధ ,ఏపీవో రాజేష్ ఏపీఎం రాందాస్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు గౌస్, సర్పంచులు రాధిక వెంకట్ రెడ్డి, గంగమ్మ శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.



జడ్చర్లలో..

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో 75 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసులు బస్తీ చౌరస్తాలు స్వచ్ఛంద సంస్థలు వివిధ రాజకీయ పార్టీల ఆఫీసుల దగ్గర జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. రోడ్లపై యువత బైక్ ర్యాలీలు నిర్వహించారు.లుంబిని హైస్కూల్లో కరస్పాండెంట్ లక్ష్మణ్ గౌడ్, రెయిన్బో హైస్కూల్లో ప్రిన్సిపాల్ మమత జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్, జిల్లా కలెక్టర్ సముదాయంలో జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర పార్టీ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ కార్యాలయం దగ్గర మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాలు ఎగురవేశారు. వివిధ పాఠశాలలో దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బాలానగర్ : బాలానగర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల సమక్షంలో విశ్వబ్రాహ్మణ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు మాధవచారి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోవిందాచారి,రవిచారి కోశాధికారి ఆంజనేయులుచారి ప్రధాన కార్యదర్శి రవి కుమార్‌చారి, గౌరవ అధ్యక్షులు మాధవచారి, ఆచారి, చక్రంచారి, సత్యంచారి, అలాగే మిగతా కార్యవర్గ సభ్యులు కుమార్ చారి,కమలాకర్ చారి,కిరణ్ చారి, సత్యంచారి,కృపాకర్ చారి,వెంకటేష్ చారి,శ్రీకాంత్‌చారి,హరి చారి, పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని దివిటీపల్లిలోని డబుల్ బెడ్రుమ్ ల దగ్గర తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్,సర్పంచ్ జారినబేగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వాహించారు. కార్యక్ర మంలో ఆటో యూనియన్ నాయకులు ఎం డీ ఖాదర్ ,నవతెలంగాణ డివిజన్ ఇంచార్జి ప్రవీణ్, రాములు, అనసూయ, మహబూబ్ నర్సిములు పాల్గొన్నారు.



గండీడ్‌లో...



మహబూబ్‌నగర్‌లో...



మిడ్జిల్‌లో...



మహమ్మదాబాద్‌లో...

మద్యం మత్తులో జెండా ఆవిష్కరణ చేస్తున్న అధికారిని అడ్డుకున్న గ్రామస్తులు



మహమ్మదాబాద్ : మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పశు వైద్యశాల కార్యాల యంపై జాతీయ జెండాను మద్యం మత్తులో ఎల్ఎస్ఏ జనార్దన్ ఎగరవేయడానికి ముందుకు వచ్చారు. కానీ గ్రామస్తులు ఆయన మద్య మత్తులో ఉన్నావు నీవు జెండాను ఎలా ఎగరవేస్తామని గ్రామ స్తులు యువజన సంఘాల నాయకులు, అడగగా నేను ఎగరవేస్తాను మీరు ఏమి చేస్తారో చేసుకోండి మీరు ఎవరికీ చెప్పు కుంటారో చెప్పుకోండి అని వాగ్వాదానికి దిగారు.సీఓఎస్‌తో జెండాను ఎగర వేయమని గ్రామస్తులంతా చెప్పారు. ఆయనతో జెండాను ఎగర వేయించారు. ఈ ఎల్ఎస్ఏ ఎప్పుడు మద్య మత్తులో ఉంటారు.నంచర్ల క్లస్టర్ కింద కొన్ని గ్రామాలున్నాయి.ఎవరుఏమైనా అడిగినా తలతిక్క సమాధా నంలు చెప్తుంటారు.ఇతనిపై ఇంతకు ముందు జెడీకి ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా జెడి స్పందించి ఆయనపై చర్యలు తీసుకొని మా గ్రామం నుంచి ఆయన ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యువకులు రాజకీయాల్లోకి రావాలి

నవతెలంగాణ - మిడ్జిల్

యువకులందరూ రాజకీయాల్లోకి రావాలని ప్రతి యువకుడు ప్రశ్నించే తత్వాన్ని నేర్చుకోవాలని యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ అన్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర యువమోర్చా అధ్యక్షునికి సన్మానం హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందరును శుక్రవారం మిడ్జిల్ మండలానికి చెందిన యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు కావలి నరేందర్ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బైకు ర్యాలీ

నవతెలంగాణ-బాలానగర్

జడ్చర్ల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం. జనవరి శనివారం జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని చంద్ర గార్డెన్స్ లో జడ్చర్ల నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు హజరౌతున్నాట్లు పెర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ న్నాయకులు ఫ్లైఓవర్ నుంచి జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు.

లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ- మిడ్జిల్



ఫిబ్రవరి మూడో తేదీన జడ్చర్ల పట్టణంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడానికి కార్య కర్తలు సిద్ధం కావాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి స్వగృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశం, మండల అధ్యక్షులు బేవిని పాండు అధ్యక్షతన ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు . గ్రామా లల్లో పార్టీ బలంగా ఉందని కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని తెలిపారు.లక్ష్మారెడ్డి బర్త్ డే వేడుకలు జడ్చర్ల లోని కావేరమ్మ పేట సమీపంలో ఉన్న హాస్పిటల్ నుంచి నేతాజీ చౌక్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి , కేక్ కటింగ్ చేయాలన్నారు. ,అనంతరం చంద్ర గార్డెన్ లో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ప్రతి కార్యకర్త కూడా రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శశిరేఖ బాలు ఎంపీపీ, సుదర్శన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాసులు గుప్తా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, జైపాల్ రెడ్డి, నామిని శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్, ప్రేమ్ కుమార్, రాములు, శ్రీనివాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు కేటాయించిన పార్టీకే మా మద్దతు '

నవతెలంగాణ- జడ్చర్ల



అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడ పత్రిక ఆవిష్కరణ చేసిన బీసీసేన మండలకమిటి. జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడ పత్రిక ఆవిష్కరణ చేసిన బీసీసేన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొల్లెమోని నిరంజన్,గొడుగు నర్సిములు మాట్లాడుతూ బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగాని అన్ని రాజకీయ పార్టీలు చూస్తు పాలనలో భాగస్వామ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి డ్డలు పెట్టని అన్నారు. మెజార్టీ ప్రజలైన బీసీలను రాజకీయంగా అణచి వేస్తూ అన్ని ముఖ్యమైన పదవులలో అగ్రవర్ణ కుల నాయకులకు పెద్దపీట వేస్తున్న అన్ని రాజకీయ పార్టీలు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో మహా బూబ్ నగర్ పార్లమెంటు సీటు బీసీల కే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న కేంద్ర మంత్రిఅమిత్ షా వచ్చే ఎన్నికలలో అతనికే పార్లమెంటు సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, జిల్లా నాయకులు గోపాల్, నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి,మండల కార్యదర్శి సురభి రఘు, కట్ట మురళి, కావలి గోపాల్ సురభి ఆంజనేయులు, కుచ్చరకల్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ఖ్యాతిని చాటిన వ్యక్తి దాసరి కొండప్ప

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పాలమూర్ పార్లమెంట్ వాసి దాసరి కొండప్పకు పద్మ శ్రీ అవార్డ్ రావడం గర్వించదగ్గ విషయమని పాలమూర్ మోదీ, బిజెపి రాష్ట్ర కోశా ధికారి బండారి శాంతికుమార్ అన్నారు. శుక్రవారం నారాయణపేట నియో జకవర్గంలోని దామరగిద్దలో ఉన్న వారి నివాసానికి వెళ్ళి పద్మ శ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా దాసరి కొండప్పను పాలమూర్ మోదీ శాంతికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ ప్రముఖ బుర్ర వీణ వాదేయకరులు శ్రీ దాసరి కొండప్పకు పద్మ శ్రీ అవార్డు రావడంతో పాలమూర్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటడం జరిగిందని ఆయన ప్రశంసించారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిరంతరం గ్రామీణ కళలను, గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తుందని శాంతికుమార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఇంచార్జ్ నాగూరావు నమోజీ, సీనియర్ నాయకులు రతంగపాండురెడ్డి, మాజీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, మధన్, మహేష్ పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి '



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం గణ తంత్ర దినోత్సవం సందర్భంగా మోడీ అను సరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధా నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రైల్వే స్టేషన్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని టిఎన్టి యూసీ జిల్లా నాయ కులు ధన్వాడ రాములు జెండా ఊపి ప్రారం భించారు. అనంతరం బైక్ ర్యాలీ తెలంగాణ చౌర స్తా చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టి యూసీ, ఐఎఫ్‌టీయూ, టి ఎన్ టీయూసి, బీఆర్ టి యు తదితర సంఘాల నాయకులు కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, ఎం రామ్మో హన్, రాములు యాదవ్ సాయిబాబా, దేవదానం, వరదగాలన్న ,ఆనందు తదితరులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాల వల్ల పెట్టుబడి దారుల ఆస్తులు 100శాతం పెరిగాయన్నారు. పెట్రోలు, డీజిల్ తదితర ధరలు పెంచడం వల్ల ట్రాన్స్‌పోర్టు రంగం కునారిల్లి పోతుందన్నారు. ఇంకోవైపున మతోన్మాదం కులతత్వం మతతత్వం పెంచి రాముని పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రజా సమస్యలను మరుగున పరుస్తూ, దేశంలో అశాంతికి కారణమవుతుందన్నారు.ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, జిల్లా నాయకులు రాజ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోనెల రాములు , మెడికల్ రిప్స్ నాయకులు మల్లికార్జున్ ,శోభన్, రమేష్, పెయింటర్ యూనియన్ నాయకులు విశ్వనాథం, ప్లంబర్ యూనియన్ నాయకులు ముక్తారా?న్, టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి నాయక్, ఐఎఫ్టియు నాయకులు గణేష్ నరసింహులు ఏఐటీయూసీ నాయకులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ నిరంకుశ పాలనపై బీజేపీ పోరు కాంగ్రెస్ కు లబ్ది '

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ నిరంకుశ నిర్బంధ పాలన పై బిజెపి నిరంతరం పోరు చేస్తే మధ్యలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో లబ్ది పొందిందని బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీమంత్రి డీకే అరుణ అన్నారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన నల్గొండ నాగర్ కర్నూల్ మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాలను కలిపి ఒక క్లస్టర్ గా మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కార్యకర్తలకు దిశా నిర్దేశకం చేస్తారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ఐదు రాష్ట్రాల్లో జరిగితే మూడు రాష్ట్రాల్లో బిజెపి మెజారిటీ స్థానాలు గెలిచి అధికారాన్ని చేపట్టిందని అదే ఉత్సాహంతో ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలు గెలుస్తామని తెలిపారు.తెలంగాణలో అత్యధికంగా 10 నుంచి 12 ఎంపీ స్థానాలు బిజెపి గెలుస్తుందన్నారు. ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అవుతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు .రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి .శ్రీ వర్ధన్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి కెవిఎల్ ఎన్ రాజు ఏపీ మిథున్ కుమార్ రెడ్డి. ప్రశాంత్ రెడ్డి. బంటు రమేష్ . అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

మేము పాలకులం కాదు సేవకులం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ : మేము పాలకులము కాదు సేవకులను అని మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గాయత్రీ ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి నూతన సంవత్సర క్యాలె ండర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సంవత్సర క్యాలెం డర్ ను ఆవిష్కరించి ప్రసంగించారు. మీ అందరి సహ కారం తో నేను అఖండ విజయం సాధించానని, మీ అందరికీ ధన్య వాదాలు తెలిపారు. మీ అందరి ప్రధాన సమస్య ఒకటి ఉంది అని అదే జి.పి లే అవుట్లు అని, ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా లే అవుట్లను ఏర్పాటు చేసే విధంగా టౌన్ ప్లానింగ్ సహకారం తో మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేసుకుందాం అని ఆయన చెప్పారు. వీలైనంత త్వరగా మీ సమస్య పరిష్కారం అయితే ప్రభుత్వానికి కూడా లాభం చేకూరుతుందని ఆయన అన్నారు.అనంతరం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ ఒబేదుల్లా కొత్వాల్, శ్రీ మారెపల్లి సురేందర్ రెడ్డి , చందు యాదవ్, సురేందర్ గౌడ్, వెంఃటేశ్వర చారి, పురుషోత్తం గౌడ్, రామకృష్ణ రెడ్డి, హైదర్ ఆలీ, యం ప్రవీణ్ కుమార్, రాజు పసుల, రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

ఉద్యమ నేతకు ఎమ్మెల్సీ పదవి గౌరవప్రదం

తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎంపి ఖాదర్ పాష



నవతెలంగాణ వనపర్తి : తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవించడం సంతోషదాయకమని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎంపి ఖాదర్ పాష అభిప్రాయ పడ్డారు. తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ వచ్చిన సందర్భంగా హైదరాబాద్ తార్నాకలోని ఆయన నివాసంలో శాలువా పూలబొకేతో వనపర్తి జిల్లా అధ్యక్షులు యంఎ.ఖాదర్ పాషా, జేఏసీ కన్వీనర్, వాగ్గేయకారులు రాజారాం ప్రకాష్, మాజీ సర్పంచ్ డబ్బు స్వామి, వాల్మీకి నాయకులు మండ్ల దేవన్నలు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ కోదండరాంకు ప్రభుత్వం గౌరవిస్తూ పదవి కట్టబెట్టడం హర్షనీయమన్నారు. .

ప్రజాభవన్ లో జాతీయ జెండావిష్కరణ



వనపర్తిరూరల్;వనపర్తి జిల్లా కేంద్రంలోని పాన్గల్ రోడ్డు నందు గల ప్రజా భవన్ కార్యాలయం దగ్గర శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నందు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీరల చందర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు విద్యార్థు లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్స్ కోఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ దివ్యాంగుల మత్స్యకార నాయకులు మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పలువురికి అవార్డులు



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూర్, అమరచింత మండల కేంద్రాలలో వివిధ శాఖలలో పనిచేస్తున్న సిబ్బందికి 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో మంచిగా సేవల అందించిన వారికి అవార్డులను ఇవ్వడం జరిగింది. ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ నాగరాజ్ ,పోలీస్ శాఖ నుంచి అమర చింత పోలీస్ స్టేషన్ కు చెందిన ఎం.డి.జమురుద్దీన్, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చెందిన జై పుష్పలత , ఎండి ఫయాజ్ ఖాన్ కు, ఆత్మకూరు వ్యవసాయ శాఖకు చెందిన కే. మహేశ్వరి, పశువైద్య శాఖకు చెందిన డాక్టర్ కే రమేష్ కు, అమరచింత మున్సిపాలిటీకి చెందిన బిల్ కలెక్టర్లు కే కృష్ణయ్య ,ఎం ప్రభాకర్ ,డ్రైవర్ లక్ష్మయ్యకు ,సాంఘిక సంక్షేమ శాఖలో ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఆనంద జి ,బ్యాంకులు సేవలు అందిస్తున్న ఎస్బిఐ ఆత్మకూరు కు చెందిన అబ్బాస్ అలీ, అమర చింత యూనియన్ బ్యాంకు చెందిన బ్రాంచ్ మేనేజర్ శివశంకర్ , సేర్పు నుండి ఏపి ఎం ఎస్. శ్రీనివాసులు, ప్రొఫెషనల్ శాఖ నుండి ఎస్ఐ వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ ఎండి ఖాదర్, ట్రెజరీ నుండి సీనియర్ అకౌంటెంట్ ఏ వెంకట్రామిరెడ్డి, మండల పరిషత్ ఆత్మకూర్ కు చెందిన మండల పంచాయతీ అధికారి నర్సింగరావు, మొదలగు వారికి వనపర్తి జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ నుండి అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత శాఖల సిబ్బంది అవార్డు పొందిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అబివృద్దిలో సర్పంచుల సేవలు కీలకమైనవి

- ఆల సహకారంతో జీపీలో మెండుగా పనులు
- వీడ్కోలు సమావేశంలో సర్పంచులకు సత్కారాలు
- మాట్లాడిన జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ - మదనాపురం

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల సేవలు కీలకమైనవని జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి అధ్వర్యంలో 16 గ్రామాల సర్పంచులకు వీడ్కోలు సందర్భంగా మండల నాయకులతో కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు ఎక్కడి గొంగడి అక్కడిగానే మిగిలిపోతే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో కొత్త గ్రామాలను ఏర్పాటు చేసుకుని,అన్ని గ్రామాల అభివృద్ధికి బిఆర్ఎస్ శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటింటికి మంచి నీరు, సీసీ రోడ్లు,డ్రైనేజీలు,వైకుంఠదామలు, పల్లె పార్కులు, క్రీడా ప్రాంగణాలు,యువతకు కిట్లు, వీధి దీపాలను కేటాయించుకోడమే కాకుండా దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో కమ్యూనిటీ హాళ్ళు,ప్రభుత్వ భవనాలు,సబ్ స్టేషన్లు, బీటీ రోడ్లు,ప్రత్యేక గ్రామ పంచాయతీలను తెచ్చుకున్నామన్నారు. ప్రజలందరి కోసం ప్రత్యేక నిధులను వెచ్చించి గ్రామ పంచాయతీల అబివృద్ధికి ఆరాటం చెందిన వ్యక్తి ఆల అని అన్నారు.అలాంటి ప్రజా నాయకుడి సారథ్యంలో పని చేసిన సర్పంచులు అందరూ బిఆర్ఎస్ సర్పంచులు కావడం చాలా అదృష్టమన్నారు.అలాంటి వారి సేవల పట్ల గ్రామాల ప్రజలు ఆశీర్వాదాలు చూపాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ, మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ ఛైర్మన్ వెంకట్ నారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,నాగన్న యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు,నాయకులు పాల్గొన్నారు.

ఉపాధిలో పని దినాలు కూలి రేట్లు పెంచాలి

నవతెలంగాణ వనపర్తి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా 2024. సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ను జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి గారి చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయంలో వ్యాపార పంటలు మరియు యంత్రాలతో వ్యవసాయం చేయడం మూలంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం గగనం అయిపోయింది. దీని మూలంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదలు ఇంకా మరింత పేదలుగా అవుతున్నారు. అప్పులపాలయ్యి ఆత్మహత్య చేసుకుంటున్న రైతాంగమే వ్యవసాయ కూలీలకు 300 నుంచి 800 రూపాయలు ఇస్తామన్నారు. కాబట్టి జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో వ్యవసాయ కూలీలకు రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే ఈ ఉపాధి పని అంతా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి వ్యవసాయానికి అనుసంధానం చేయకపోవడమే మంచిది అని అన్నారు. క్యాలెండర్ విడుదల కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆంజనేయులు, జిల్లా జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, ఉపాధ్యక్షులు అజయ్, దేవన్న జిల్లా సహాయ కార్యదర్శి వి. కృష్ణయ్య, జిల్లా నాయకులు నిరంజన్, చిరంజీవి, మాదగం శ్రీను, మొగిలి, మహబూబ్ పాషా, బాల గౌడ్, రవి ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో నాయకులు పరిశీలన

నవతెలంగాణ -మదనాపురం

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పట్టించుకోకపోవడంతోనే నెల్విడి ఎత్తిపోతల పథకం శిథిలావస్థకు చేరిందని మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు బక్షి హనుమాన్ రావ్ అన్నారు.శుక్రవారం నాడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి లిఫ్టును పరిశీలించి మాట్లాడారు. నెల్విడి,నర్సింగపురం, కొన్నూర్,కొన్నూర్ తాండా,ద్వారకనగరం గ్రామాలకు చెందిన 3200 ఎకరాల ఆయకట్టు రైతుల ప్రయోజనం కోసం 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకాన్ని రైతులు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా బిఆర్ఎస్ పట్టించుకోలేదన్నారు.అభ్యర్థిగా గ్రామాలకు వచ్చిన సందర్భంగా జిఎంఆర్ ఎమ్మెల్యేగా అయిన వెంటనే పునరుద్దరణ పనులు చేపడతానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.అందులో బాగంగా ఎమ్మెల్యే సూచనలతో మండల కాంగ్రెస్ నాయకులను తీసుకెళ్ళి మెకానిక్ ల అధ్వర్యంలో పరిశీలించినట్లు వెల్లడించారు.ఎన్నో సంవత్సరాలుగా మూలకు పడ్డ మోటార్లను రిపేర్ చేయించాల్సిన అవసరం ఉందని మధుసూదన్ రెడ్డికి విన్నవించామన్నారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పనులను వేగవంతం చేయాలని మండల నాయకులకు సూచించారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్నమాజీ ఎంపిపి అక్కల మహదేవన్ గౌడ్, మాజీ సర్పంచ్ వేమన్న,నాయకులు శ్రీనివాస్, చంద్రారెడ్డి, కొండన్న, రవీందర్ రెడ్డి, మల్లేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- బిఆర్‌యస్ జిల్లా పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ప్రజా భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ



వనపర్తిలో..

వనపర్తి : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జెడ్పీ చైర్మన్ ఆర్ లోక్‌నాథ్ రెడ్డి ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌నాథ్ రెడ్డి, గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ మాట్లాడారు. ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శణీయంగా నిలిచిందని డాక్టర్.బి.అర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల చిన్న రాష్ట్రాల అవతరణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, కురుమూర్తి యాదవ్, సర్దార్ ఖాన్, గులాం ఖాదర్ ఖాన్, కోళ్ల వెంకటేష్, జాత్రునాయక్, కౌన్సిలర్స్ పాకనాటి కృష్ణ, లక్ష్మినారాయణ, కంచె రవి, నక్క రాములు, నాయకులు పరంజ్యోతి, ఉంగలం తిరుమల్, స్టార్ రహీమ్, వాజ్రాల సాయిబాబా, శరవంద, చిట్యాల రాము, పెద్ద ముక్కుల రవి, గౌస్, సిరివాటి మన్యం, వహీద్, వి రమేష్ పాల్గొన్నారు.

వనపర్తి : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జాతీయ పతాకాన్ని శుక్రవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఆయన 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్లచందర్, కౌన్సిలర్లు చీర్ల సత్యం సాగర్, వెంకటేష్, బ్రహ్మం చారి, జయసుధ మధు, విభూది నారాయణ, లక్ష్మి రవి యాదవ్, కోఆప్షన్ సభ్యురాలు ఖైరున్ షఫీ, లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల హిల్స్‌లో జాతీయ పతాకావిష్కరణ

రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కేంద్రం తిరుమల హిల్స్‌లోని సాయి కష్ణ అపార్ట్‌మెంట్ ముందు కో-ఆపరేటివ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ అయిన తిరుమల హిల్స్ బిల్డర్ మహేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎగురవేశారు. ప్రజలకు ఎమ్మెల్యే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, పెబ్బేరు ఎంపీపీ శైలజ కురుమూర్తి, నాయకులు ఐ సత్యారెడ్డి, సుధీర్, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయ కురాలు ధనలక్ష్మి, శేఖర్ మసికొండ, కేబీ నరసింహ, శంకర్, తిరుమల హిల్స్ వాసులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో..

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో : వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ దగ్గర గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్స్ కోఆప్షన్స్ నెంబర్ ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళా, దివ్యాంగుల మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

పెబ్బేరు;75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలనుశుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. పురపాలక కేంద్రంలో మునిసిపాలిటీ నందు కమిషనర్ ఆదిశేషు, వ్యవసాయ కార్యాలయంలో చంద్రమౌళి, ప్రెస్ క్లబ్లో బాల వర్ధన్, మండల పరిషత్ కార్యాలయంలో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మి జాతీయ జెండాను ఎగరవేశారు. సుభాష్ చంద్రబోస్ చౌరస్తా దగ్గర, బైపాస్



పెబ్బేరులో..

నందు స్వామి వివేకానంద విగ్రహం దగ్గర, సింగల్ విండో, పోలీస్ స్టేషన్, వ్యవసాయం మార్కెట్ తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలు కార్యాలయయాలు, గ్రామ పంచాయతీల దగ్గర జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్ర స్వామి, కౌన్సిలర్లు, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జెడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, వైసిపి కోట్ల బాలచంద్రారెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు పార్టీలకతీతంగా నాయకులు యువకులు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

వీపనగండ్ల; మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ప్రజాప్రతినిధులు, ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీడీవో కథలప్ప, మండల మహిళా సమైఖ్య కార్యాలయం దగ్గర అధ్యక్షురాలు శాంతమ్మ, తహసిల్దార్ కార్యాలయం దగ్గర తాసిల్దారు వరలక్ష్మి, సామాజిక ఆరోగ్య కేంద్రం దగ్గర డాక్టర్ ప్రియాంక పంచాయతీ కార్యాల దగ్గర పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగరేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు ఎంపీ ఓ శ్రీనివాస్ రావు, ఏపీఓ శేఖర్ గౌడ్ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ అమీర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి, జూనియర్ అసిస్టెంట్ రఘు, ఆర్ ఐ, కురుమూర్తి, సర్వేయర్, పెన్నయ్య, ఎంపిటిసిల పోరంసంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్ గ్రామ ల సర్పంచ్ లు మౌలాలి, రామేశ్వరరావు



ఆత్మకూరులో..

మానస మౌలాలి, రాణీ రాంచందర్, పద్మ, ఎద్దుల అరుణ, జయసుధ, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూర్; అమరచింత మండల కేంద్రాలలో గ్రామాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ నాగరాజు, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల తాసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో రాజు, సిడిపిఓ కార్యాలయం నందు భారతి, వివిధ కార్యాలయం నందు సంబంధిత అధికారులు,ప్రభుత్వ ,ప్రవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణ ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.శుక్రవారం అమరచింత పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి గారు జన్మదినం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎత్తిపోతల సంఘం మాజీ అధ్యక్షురాలు సౌజన్య రెడ్డి గారి చేతి మీద బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దేశాయి ప్రకాష్ రెడ్డి ,సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా,అమచింత మాజీ సర్పంచ్ పురం వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సి బాలస్వామి, బలరాముడు, కరుణాకర్ ,రెడ్ క్రాస్ సభ్యులు శ్యామ్, స్కూల్ ఉపాధ్యాయులు విజయ్, ప్రకాష్, పాండు, ఒగ్గు రమేష్ ,కిరణ్ , శారద ,వైడూర్య ,హసీనా తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం; మండల కేంద్రంతో పాటు దుప్పల్లి,అజ్జకొలు,కొన్నూర్, తిర్మలాయపల్లె, దంతనూర్,రామన్ పాడ్,శంకరమ్మ పేట తదితర గ్రామాల్లో శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయాల్లో అధికారులు,పాఠశాలలలో ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు.పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు.కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహాం లింకన్,ఎంపీడీఓ నాగేందర్, ఆయా శాఖల అధికారులు,నాయకులు,ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



మదనాపురంలో..

ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాలు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందిస్తామనివనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా ప్రభుత్వం, సిబ్బంది శ్రమిస్తోందని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అర్హులైన వారందరికీ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను వనపర్తి జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. దేశం కోసం అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులకు జోహార్లు అర్పిస్తూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా రూపుదిద్దుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సారథ్యంలో ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా తయారు చేసి, ఆమోదించబడిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీ నుండి అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు.జనవరి 25న, కలెక్టర్



కార్యాలయంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. జిల్లా అధికారులతో కలిసి పట్టణంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై బైక్ ర్యాలీ నిర్వహించి, 80 సంవత్సరాలు పైబడిన, కొత్తగా ఓటర్లుగా నమోదైన వారిని సన్మానించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీతో కలిసి స్వాంతంత్ర్య సమర యోధురాలు సీతమ్మ, తెలంగాణ పోరాటంలో అమరులైన కుటుంబ సభ్యులు సురేష్, నాగరాజు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కష్ణమూర్తి, అదనపు కలెక్టర్ ఎల్బీ సంచిత్ గంగ్వార్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ : పాన్గల్ మండలం లోని ప్రభుత్వ కార్యాలయంలో, ప్రైవేట్ సంస్థల్లో 75 గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పానగల్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ , గ్రామ సర్పంచ్ శాంతమ్మ గ్రామ కార్యదర్శి నర్మదా ఉన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు అమర్ చింత మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అమరచింత పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే మహేందర్ డ్డి ,మాజీ ఎంపీటీసీ విష్ణు ,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం ,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి , ఎస్టీ సెల్ మండల అద్యక్షుడు హన్మంతు నాయక్,మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి గారు,పురం రాజు ,పెద్ద బుచ్చి రెడ్డి ,పట్టణ ఉపాధ్యక్షులు పోతు శ్రీధర్,నాగు నాయక్ మండల అధ్యక్షులు పరమేష్, మాజీ మండలాధ్యక్షుడు రహమతుల్లా, టాకి ఆంజనేయులు, వినయ్ కుమార్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తుల కూటమిని గద్దె దించడమే లక్ష్యం

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం.డి. జబ్బార్
- జిల్లా కేంద్రంలో ట్రాక్టర్,ఆటో,ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ



వనపర్తిలో..

నవ తెలంగాణ -వనపర్తి

దేశంలో రాజ్యమేలుతున్న కార్పొరేటు, మతోన్మాద శక్తుల కూటమిని గద్దె దించడమే లక్ష్యమని రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం.డి జబ్బార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడింగ్ యూనియన్‌లు, సిఐటియు- ఏఐటియుసి- ఐఎఫ్. టి యు సంయుక్త కిసాన్ మోర్చా, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక వనపర్తి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువు కట్ట నుండి పాత బజారు, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, బస్టాండు మీదుగా మర్రికుంట ధర్నా చౌక్ వరకు శుక్రవారం ట్రాక్టర్లు, ఆటోలు, బైకుల భారీ ర్యాలీని నిర్వహించారు. కేంద్ర ట్రేడ్ యూనియన్లు, రాష్ట్ర ట్రేడింగ్లు, అఖిల భారత రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నాచౌక్‌లో చేపట్టిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అధ్యక్షతన వహించారు. ఈ సభను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం.డి. జబ్బార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి, ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజన్న, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోషా, రైతు సంఘం జిల్లా నాయకులు రాబర్ట్, ప్రసంగించారు. 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వర్గాలంతా కార్పొరేటు, మతోన్మాద శక్తుల కూటమిని గద్దె దించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కేంద్ర బీజేపీ కార్పొరేటు మతతత్వ విధానాలను ప్రతిఘటించాలన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటిద్దామన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. కనీసం మద్దతు ధరకు చట్టం చేయాలని, ఉపాధి హామీకి నిధులు పెంచి 200 రోజులు పని కల్పించాలని, రోజూ కూలి 600 రూపాయలు కూలి ఇవ్వాలన్నారు. మున్సిపల్ పట్టణాలకు ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దష్టి మరలచడానికి ఆర్ఎస్ఎస్ నేతత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చిందన్నారు. రాబోయే కాలంలో 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని కార్పొరేట్ అనుకూల బిజెపిని ఓడించడమే లక్ష్యంగా కార్మికులు, రైతులు, కూలీలు, పేదలు, సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. బాల్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, సీఐటీయూ జిల్లా నాయ



ఆత్మకూరులో..



కులు రాము, నిక్సన్,ఆర్.ఎస్‌రమేష్ ,జిమదన్,డి. కురుమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతలన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు, జిల్లా నాయకులు అజయ్ ,చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనిత ,జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల ,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం బైక్ ర్యాలీ .నిర్వహించడం జరిగింది.నరేంద్ర మోడీ బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని నల్ల చట్టాల రద్దు కోరుతూ. ఏడాది పాటు పోరాడిన కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని. ఉద్యమం లో మరణించిన రైతు ల కుటుంబాలకు ఒక కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని. రైతులు పండించిన దాన్యాలకు కనీసమద్దతు ధరలు కల్పించాలన్నారు.పట్టణంలోని వివిధ వార్డులలో బైకులపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వామపక్ష ప్రజా సంఘాల నాయకులు, జిల్లా అధ్యక్షులు గోపి..సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్...వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు. అజయ్. ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్.సామెల్. జిల్లా అధ్యక్షులు రాజన్న. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు శ్యాం సుందర్.. తోకలి కృష్ణయ్య. శ్రీను. తిరుమల్.తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com



ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

నవతెలంగాణ-కందనూలు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రంలోని టౌన్ హమాలీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉదేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దాం ఫిబ్రవరి 16న కేంద్ర బీజేపీ కార్పొరేట్ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పునుకోవాలని వారి వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి లక్షలాది కుటుంబాలకు వివరించాలని ఆయన కార్మిక లోకానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె గ్రామీణ బంధు అన్ని కార్మికుల రంగాలను కలుపుకొని జయప్రదం చేయాలని, కార్మిక ఉద్యోగ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలన్నీ పిలుపునిస్తున్నాయి. మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానని మాటలను మర్చిపోయారు. 2014 స్వామినాథ కమిషన్స్ ఫోర్స్ మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి మినిమం సపోర్టు ప్రైస్ చెల్లిస్తామన్న హామీని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకోలేదు వెంటనే అమలు చేయాలి. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఏసి 20.50శాతం ఉండేలా చట్ట భద్రత కల్పించాలి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పే కమిషనర్ నియమించకుండా జాప్యం చేస్తున్నది. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దుచేసి తిరిగి యధావిధిగా పాత కార్మిక చట్టాలను పెరిగిన ధరలు కనుగుణంగా మార్చాలి అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి స్కీమ్స్ అన్నిటిని వెంటనే అమలు చేయాలి. కార్మికులందరూ ఈ సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య టౌన్ హమాలి యూనియన్ నాయకులు వెంకటస్వామి, భాస్కర్, కృష్ణయ్య, మల్లయ్య, వెంకటయ్య, ధర్మయ్య, బాలయ్య, వెంకటేష్, మోహన్, నరేష్, రాజు, వెంకట్, కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయికి కేకే రెడ్డి పాఠశాల విద్యార్థుల ఎంపిక

తెలకపల్లి : మండల కేంద్రంలోని కేకేరెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయి సాత్విక్, రోహిత్ తేజ ఇటీవల నిర్వహించిన దక్షిణ భారతదేశ శాస్త్ర సాంకేతిక గణిత వైజ్ఞానిక రాష్ట్రస్థాయి ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాష్ట్ర సైన్స్ స్పేర్ ప్రదర్శనలో విద్యార్థులు చేసిన ప్రయోగం 'బహుళార్థ సాధక వ్యవసాయ పరికరం' రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.రఘురామిరెడ్డిలు శుక్రవారం తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ డి.ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఆధార్ క్రమబద్ధకరించుకోవాలి

తాడూర్ : ఆధార్ క్రమపద్ధకరించుకోవాలని పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి అందుబాటులో ఉందన్నారు. ఆధార్ అప్డేట్ పేరు మార్పిడి సంవత్సరం నుండి మూడు సంవత్సరాల వరకు 5 సంవత్సరాల పైబడిన వారికి కూడా ఆధార్ కార్డు తీసుకునే అవకాశం ఉందన్నారు. జనవరి 26 నుండి 31వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కోడేరు : మండల కేంద్రానికి చెందిన వడ్ల ముత్యాలమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు దూ రెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి మరియు అనుముల కృష్ణ కలిసి మృతురాలి కుటుంబానికి వెళ్లి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తెలకపల్లి : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన యండి.జాఫర్ కుటుంబాన్ని పరామర్శించి మండల పంచాయతీ అధికారి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ కలిసి రూ.51,వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి, నజీర్, ఈశ్వర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు డైల్ యువర్ డీఎం

కందనూలు : డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ టి.దేవరాజు శుక్రవారం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా గ్రామాల ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీ యొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్ 9959 226288 ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

సాంప్రదాయాలను కాపాడటంలో ముందుండాలి

కందనూలు : సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడటంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని అతిథిగా వచ్చిన రామారావు అన్నారు. స్థానిక జ్ఞాన వికాస భారతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాహుమతుల వితరణ కార్యక్రమంలో పాల్గొనీ రంగవల్లి పేరిట ముగ్గుల పోటీలు నిర్వహించారు. అంతేగాక సుదూర ప్రాంతాల నుండి పాల్గొనుటకు వాట్సాప్ ఉపయోగించి దాంట్లో ఫస్ట్ సెకండ్ థర్డ్ ఫోర్త్ ఫిఫ్త్ బహుమతులు ఇచ్చారు. విజేతలు పద్మజ నాగర్‌కర్నూల్ ఫస్ట్ ప్రైస్ ఊర్మిళ దేవరకొండ సెకండ్ ప్రైజ్ అనిత, నాగర్‌కర్నూల్ థర్డ్ ప్రైస్ లావణ్య, నాగర్‌కర్నూల్ ఫోర్త్ ప్రైస్ కమలకుమారి, గుంటూరు ఫిఫ్త్ ప్రైస్ ముఖ్య అతిథులు రామారావు, జంగయ్య, నాగప్రసాద్, నరసయ్య గీతాంజలి, లెక్చరర్ జ్ఞాన వికాస భారతి సభ్యులు సుధారాణి, సోమ ప్రగతి, సురేంద్ర చారి, రమాదేవి, బ్రహ్మాచారి, సుల్తాన్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం..

వెల్దండ : మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రూ.30వేల విరాళం గ్రామ సర్పంచ్ వెంకటమ్మకు శుక్రవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా చేస్తున్నట్లు వెంకటయ్య గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటయ్య తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ విస్తృస్థాయి సమావేశంలో వెల్దండ నాయకులు

వెల్దండ : హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంటు స్థాయి సోషల్ మీడియా విస్తృతస్థాయి సమావేశానికి వెల్దండ మండల నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వెల్దండ మండల బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి మాట్లడుతూ త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అధిష్టానం నాయకులు సూచించినట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్‌తో, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలను కలిశారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ గుత్తి బాలకృష్ణ, మండల నాయకుడు రవి గౌడ్, ఏకుల శ్రీను, గోరటి దశరతం పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాహాయం

పెద్దకొత్తపల్లి : మండలానికి చెందిన కూర బాలు అనే విద్యార్థి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్నాడు. విద్యార్థి కరాటే పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో జరిగే కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. ఇతడు బీద పరిస్థితిలో ఉండడం చూసి ప్రధాన ఉపాధ్యాయుడు మదిలేటి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వర రెడ్డి, జడ్పీటీసీ మేకల గౌరవమ్మ ఎంపీటీసీ శశికళ శివ శంకర్, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహాకు తెలిపారు. వారు వెంటనే స్పందించి రూ.50వేలు అందజేశారు. అలాగే స్కూలు ఉపాధ్యాయ బృందం రూ.5వేలు అందజేశారు. అనంతరం బాలుకు తండ్రి అంజనేయులుకు వీరు శాలువాలతో సన్మానించారు.

అనుమతి పత్రాలు లేని ఎరువుల బస్తాలు సీజ్

నవతెలంగాణ-కందనూరు

నాగర్‌కర్నూల్ పట్టణంలోని నాగార్జున ఫెర్టిలైజర్స్ సీడ్స్ షాప్‌లో నాగర్‌కర్నూల్ డివిజన్ సహాయ సంచాలకులు రమేష్‌బాబు శుక్రవారం తనిఖీలు నిర్వహించి షాపులో 450 బస్తాలు ధ్రువీకరణలు పత్రాలు లేని యూరియా నిలువలను గుర్తించడం జరిగింది. ఇట్టి నిల్వలను గుర్తించిన గోదాములను సీజ్ చేసి శాఖ పరమైన చర్యలకు ఆదేశించడం జరిగింది.

రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలు విస్తృత పరుద్దాం



కందనూలు : రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా శాఖ సెక్రెటరీ రమేష్ రెడ్డి ఆధ్వర్యం లో మేనేజింగ్ కమిటి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం పనులు పూర్తి కోసం ఫండ్స్ సేక రణ, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులలో సామాజిక బాధ్యత పెంచేలా కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థికి సీపీఆర్ ట్రె నింగ్ అందించాలని, క్రీడలలో ఉత్సహా వంతులైన విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత లాంటి సమా జిక అంశాలపై వెయ్యి మంది విద్యార్థులతో 2కె రన్ నిర్వహణ లాంటి వినూత్నత మైన కార్యక్రమాల నిర్వహణకు సరైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయా లని సభ్యులు ఓకె అభిప్రాయంతో ఆమోదించారు. కార్యక్రమంలో ట్రెజరర్ రాధ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్, రెడ్‌క్రాస్ సభ్యులు డా.వెంకట్‌దాస్, కుమార్, రాజ్‌కు మార్, దినకర్, శ్రీధర్, కృష్ణరావు, సాయిబాబా, మేషక్, సురేష్, రాజవర్ధన్‌రెడ్డి, ప్రసాద్, సురేష్‌బాబు, సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

• ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించారు. గణతంత్ర దినోత్సవానికి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి విముక్తమైన భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా 1950 జనవరి 26న అవతరించిందన్నారు. ఆ రోజు నుండి భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 140మంది అధికారులు, ఉద్యోగస్తులు వివిధ గ్రామాల సర్పంచులకు ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా ఉపాధ్యాయుడు గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు. అలాగే పేద ప్రజల సంక్షేమానికి తమ శాఖల వారీగా అధికారులు తోడ్పాటునందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌లు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం అదనపు కలెక్టర్ సమీకృత కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ నాగర్‌కర్నూల్‌లో పర్సన్ ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ కార్యాలయం రాధాకృష్ణ సేవాసదన్ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్‌రెడ్డి నివాసంలో తిమ్మాజీపేట పాండు, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజా పరిష త్ కార్యాలయంలో జడ్పీ చైర్పర్సన్ బి.శాంతాకుమారి రవీందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అదనపు ఎస్పీ రామేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, అరుంధతి, గ్రంథాలయ సిబ్బంది, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, వార్డెన్ చెన్నయ్య, వెంకటశెట్టి, బాలస్వామి, ప్రభాకర్, దొడ్డ నారాయణరెడ్డి, అనురాధ, శ్రీనివాసులు, వేణుగోపాల్, కళాధర్ శర్మ, బీజేపీ యువ నాయకుడు డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి, అర్థం రవికుమార్, బీఆర్‌ఎస్ కౌన్సిలర్స్ ఎండబెట్ల శ్రీను, మోతి, కరణ్‌లాల్, నాయకులు అర్జునయ్య, సుబ్బయ్య, వెంకటేష్, భీమయ్య, భీముడు, సత్యం అహ్మద్, విష్ణు, జడ్పీటిసి శ్రీశైలం, జడ్పీ సీఈఓ ఉష, అధి కారులు, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, గురుకులాలు, స్వచ్ఛంద, రక్షకభట, మండల వ్యవసాయ శాఖ, ఎంఆఈఓ, బ్యాంక్ సింగిల్ విండో కార్యాలయాలలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీపీ కొమ్ము మధు, ఎంపీడీవో భాస్కర్, ఎంఈఓ చంద్రుడు నాయక్, ఏవో సందీప్ కుమార్ రెడ్డి, ఎంపీఓ వెంక ట్, సింగిల్విండో చైర్మన్ డి.భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, డైరెక్టర్లు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల, పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపల్స్, నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటీ సీలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, యూత్ సభ్యులు, ప్రజలు వేడుకలను నిర్వహించారు.



ఉప్పునుంతల : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిధిలోని వెల్టూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-92 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నామని తిరుపతయ్య, సునీత, పరమేశ్వర్‌రెడ్డి, కిషన్, బుచ్చిరెడ్డి పాఠశాలకు ప్రింటర్ ప్రదానం చేశారు. అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పద్ధతిగా ఆటపాటలతో రెవెన్యూ అధికారులు కలిసికట్టుగా డ్యాన్సులు చేశారు. అనంతరం క్రీడల్లో గెలిచి న విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ తాబితారాణి, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ రెడ్డి సుగుణమ్మ, రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోల్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, విద్యాభిమానులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి, యూత్ నాయకులు, వెల్టూరు గ్రామ సర్పంచ్ కట్టా సరితా అనంతారెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఉమా శంకర్, ఉప సర్పంచ్ శ్రీను, ఎంపిటిసి రంగారెడ్డి, వార్డు మెంబర్లు లింగమయ్య యాదవ్, నరేష్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, నాయకులు లింగమయ్య, గుడ్డటి బాలరాజు, ఉప్పరి బాలరాజు, ప్రహ్లద్, జంగారావు శ్రీను, సయ్యద్, లక్ష్మమ్మ, లాలూ గౌడ్, నాగార్జున, సైదులు, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంతో పాటు 27 గ్రామ పంచాయితీలతో పాటు తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పాఠశాలలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ, ఎంపీడీవో విజయభాస్కర్, ఎస్సై సుగూరి కురుమూర్తి, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అచ్చంపేట : నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో జనవరి 27 గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. పట్టణంలోని వెలాసిటీ ప్రైవేట్ పాఠశాల విద్యా ర్థులు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న జాతీయ నాయకుల వేషధారణ పట్టణ ప్రజలను ఆకర్షించింది. కార్యక్రమంలో వెలాసిటీ పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ, యువజన సంఘాల వద్ద జెండాలు ఆవిష్కరించిన వారిలో తహసిల్దార్ సలీముద్దీన్, గ్రామ సర్పంచ్ శివశంకర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వేనేపల్లి అరుణ, కేజీబీవీ వద్ద ఎస్ఓ లలిత, బిసి బాలికల వసతి గృహం వద్ద హెచ్‌డబ్ల్యూఓ కురుమమ్మ ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద హెచ్‌డబ్ల్యూఓ పాండు, ఉన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చంద్రమౌళి, పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల కేంద్రం బల్మూరులో అంగన్వాడీ కేంద్రాల వద్ద జయప్రద, శ్రీదేవి, భాగ్యమ్మ సునీత, నీలాబాయి, సర్పంచ్ రేవతి లింగస్వామి ఘనంగా నిర్వహించుకున్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, పీఏసీఎస్, ఐకేపీ, ఎంఆఈఓ, ఏవో, పోలీసు స్టేషన్, పశు సంవర్ధక శాఖల కార్యాలయాలతో పాటు కేవీకే, ఆర్ఏఆర్ఎస్, ప్రాథమిక వైద్య కేంద్రాలు, జవహర్ నవోదయ విద్యాలయం, ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, యువజన, మహిళ సంఘాల భవనాల్లో మేధాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, పలు గ్రామపంచాయతీల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు, ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీఓ రాములునాయక్, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాలరాజుగౌడ్, ఎంపీటీ సీల సంఘం మండల అధ్యక్షుడు మంగి విజయ్, ఎస్సై రాములు, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, ఏది నీతి, ఏపీఎం రజిత, ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి, కేవీకే కో-ఆర్డినేటర్ ప్రభాకరె డ్డి, నవోదయ ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్, సర్పం చ్‌లు లావణ్య నాగరాజు, శ్యామ బాలీశ్వర్, లక్ష్మి అవంతి, అమృతెడ్డి, సుదర్శ గౌడ్ చంద్రకళ, జి.శేఖ రెడ్డి, మహేష్‌రావు, మాధవి, రంగమ్మ పాండు నాయక్, అంజి, లింబియా నాయక్, నాయకులు అనిల్ గౌడ్, గంగనమోని రాములు, మధు, వెంకటేష్ గౌడ్, ఆయా శాఖల అధికారులు, స్కూల్ ప్రిన్సిపాల్ జి.రమేష్, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డి.కృష్ణతేజ, టీచర్స్ కళ్యాణ్, విష్ణు, సోమ్లా, భాగ్యమ్మ రాజు, డి.కృష్ణారెడ్డి, భ్రమరాంబ, రేష్మ, పుష్పలత, షాహినా, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జోగు నాగేషయ్య జండా ఆవిష్కరించి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని గ్రామాలలో 75వ గణతంత్ర వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండి.యూసుఫ్ అలీ, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నచర్లలో సర్పంచ్ రాధా బాలస్వామి, ముష్టిపల్లిలో సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, ఆదిరాలలో సర్పంచ్ భాగ్యమ్మ కురుమయ్య దేవుని తిరుమలపురంలో సర్పంచ్ సత్యం, గంట్రావుపల్లిలో సర్పంచ్ చిన్నయ్య, సాతాపూర్‌లో సర్పంచ్ పద్మమ్మ, మారడమాన్ దీన్నేలో సర్పంచ్ సునీత కృష్ణమాచారి, పెద్ద కార్పాములలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చిన్న కొత్తపల్లిలో సర్పంచ్ పెద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మరికల్‌లో సర్పంచ్ కృష్ణవేణి రాములు, జొన్నలపాడులో సర్పంచ్ ఇందిరా రవినాయక్, సర్పంచ్ బొల్లి దేవేందర్, చంద్రకల్‌లో సర్పంచ్ బాల్ నరసింహ, స్కూల్‌లో ప్రధాన ఉపాధ్యాయురాలు శివమ్మ. అదేవిధంగా వివిధ గ్రామాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, ఎంపీటీసీ శశికళ శివశంకర్, గ్రామ సర్పంచ్ బచ్చన్న గౌడ్, గ్రామ సెక్రెటరీ బాలకృష్ణ, ప్రధాన ఉపాధ్యాయులు శివమ్మ, ఉపాధ్యాయుడు నవీన్, రమేష్, మహా రాజ్ వార్డు మెంబర్ తిప్పరాజు కృష్ణయ్య, వట్టిపల్లి బురాన్, సింగర్ శంకర్ గౌడ్, తిప్పరాజు కృష్ణయ్య, మోహన్, అంజి, శ్రీకాంత్, విష్ణు, చింటూ, శంకర్ రాముడు, స్పాన్సర్ తోకల రాము యాదవ్, కోట్ల శివ, యాటగిరి, శివ, ఏదుల వినీత్, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాడూర్ : తెలంగాణ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తాడూరు మండల ఎంపీడీవో, తహసీల్దార్, గ్రామ పంచాయతీ యువజన సంఘాల ప్రభు త్వ ప్రైవేటు పాఠశాలలో మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, యువజన సంఘాల నాయకులు గడ్డం బంగారయ్య, మహేష్, విజయ్ ఆయా గ్రామాల సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, యువజన సంఘం సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ డెస్క్ : మండల కేంద్రంలో వంకేశ్వరం, చిట్లంకుంట, చెన్నంపల్లి, ఉడిమిళ్ల, మారెడుగు, ఇప్పలపల్లి, మద్దిమడుగు గ్రామాలలో శుక్రవారం గ్రామపంచాయతీల్లో, ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో, ప్రభుత్వ హాస్పిటల్‌లో, తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భీష్మ నాయక్, ఎంపీపీ బిక్య నాయక్, సర్పంచ్ ప్రవీణ్, దశరథం, డాక్టర్ గౌతమ్, గ్రామస్తులు, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో గల వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తిమ్మాజిపేట : మండలంలో కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జేకే.మోహన్, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచు వేణుగోపాల్ గౌడ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కరుణాశ్రీ, సింగల్ విండో కార్యాలయంలో ఉపాధ్యక్షుడు రాందేవ్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం మిఠాయి పంపిణీ చేశారు.

వెల్దండ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా వాడ వాడలో ఎగిరింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలను, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగు రవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,పాల్గొన్నారు.



అచ్చంపేటలో..



తిమ్మాజిపేటలో..



వెల్దండలో..



బిజినపల్లిలో..



కోడేరులో..



పెద్దకొత్తపల్లిలో..




పదరలో..



తాడూరులో..



కొల్లాపూర్‌లో..



బల్మూరులో..



తెల్కపల్లిలో..



ఉప్పునుంతలలో..



వంగూరులో..

ఉత్తమ అవార్డులందజేత



వంగూరు..

వంగూరు : మండల కేంద్రంలో 27 గ్రామపంచాయ తీలకు గాను కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఎంపిక చేశారు. ఈ విషయంపై కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ భారతమ్మ, ఉప సర్పంచ్ వేమారెడ్డి పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ గ్రామ ప్రజలతో పాటు మండల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో రెండేళ్ల నుండి నాయబ్ తహసిల్దారుగా వెంకటరమణ విధులు నిర్వహిస్తున్న పనితీరును గుర్తించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ నాయాబ్ తహసిల్దారుగా వెంకట రమణ ఉత్తమ ప్రశాంశ పత్రాన్ని అందుకున్నారు.

ఉప్పునుంతల : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్ర వారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ ఉప్పునుంతల మండల కేంద్రంలోని ఉత్తమ అవార్డులను ఎస్ఐ గురుస్వామి, ఎంపీడీవో లక్ష్మణ రావు, గ్రామ సర్పంచ్ కట్ట సరితనంతరెడ్డి, హైస్కూల్ పాఠ శాల విద్యార్థిని ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

కోడేరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోడేరు మండల పరిధిలోని ఎత్తం గ్రామ సర్పంచ్ సాయి వరలక్ష్మికి కలెక్టర్ అవార్డు ప్రశంస పత్రాని కలెక్టర్ అందిం చారు.

బిజినేపల్లి : గణతంత్ర దినోత్సవాలు పురస్కరించు కొని శుక్రవారం మండలంలోని పాలెం మేజర్ గ్రామపంచా యతీని జిల్లాలో ఉత్తమ పంచాయతిగా ఎంపిక చేశారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండలంలోని వెంకాయ పల్లి గ్రామం ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు దక్కించు కుంది. మండల అధికారులు ప్రజాప్రతినిధుల ప్రోత్సహించడం వల్ల గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును ప్రకటించిందని సర్పంచ్ నరసింహారెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి కవితతో కలిసి సర్పంచ్ ఈ అవార్డును అందుకున్నారు.

వెల్దండ : 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ చేతుల మీదు గా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును శుక్రవారం వెల్దండ గ్రామ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి అందుకు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, డిపిఓ కృష్ణ , జిల్లా ఉన్నతాధికారులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, అలీ, పంచాయతీ కార్యదర్శి గిరి ఉన్నారు.



ఉప్పునుంతల..



కోడేరు..



బిజినపల్లి..



తిమ్మాజిపేట..



వెల్దండలో..

శిలాయుగ నిలువురాళ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



క్రిష్ణా : కృష్ణా మండలంలోని ముడుమాల్ గ్రామ శివారులో ఉన్న బృహత్ శిలాయుగ నిలువురాళ్లు, ప్రాచీన ఖగోళ జ్ఞాన నిదర్శన రూపాలను నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ అనిల్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. అక్కడ స్వాతంత్ర్య సమర యోధుల రూపాల్లో ఉన్న చిన్నారులు మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్శనలో అక్కడి ఆర్కియాలజిస్ట్ ప్రొఫెసర్ కెపె రావు స్థల విశిష్టతను వివరిస్తూ ఈ ఆధారాలు ప్రాచీన మానవుల ఖగోళ శాస్త్ర జ్ఞానాన్ని సూచిస్తాయని, ఇక్కడ ఉన్న నక్షత్ర మండల రూపాలు, దక్షిణ ఆసియాలో అతి పురాతనమైనవి. ఈ ప్రదేశం బహుశః పూర్వకాలపు ఖగోళ పరిశీలనా కేంద్రం కావచ్చు అని తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ నారాయణపేట ఆధ్వర్యంలో కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష,స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ నుంచి ప్రతి పాఠశాలకు నెలవారి విద్యా మాసపత్రికను నిలువురాళ్లు అనే శీర్షికతో విడుదల చేశారు. ఈ సందర్శనలో జిల్లా ఏఎంఓ విద్యాసాగర్ , ఎస్ఓ శ్రీనివాస్ ,డీఆర్పీలు నరేందర్ , శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి ,రాఘవేంద్ర , లక్ష్మణ్ , అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అయిజ : అయిజ పట్టణ పలు ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నీలీ గోవిందు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టౌన్ 2 సబ్ స్టేషన్ విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల చేయనుండడంతో భరత్ నగర్ కొత్త బస్టాండ్, టీచర్స్, కాలనీ సంత బజార్, తెలంగాణ చౌరస్తా, ఎమ్మార్వో ఆఫీస్, ఎస్సీ కాలనీ, కర్నూల్ రోడ్డు చౌరస్తా,ఉత్తనూర్ చౌరస్తా, ప్రాంతాల్లో ఉదయం 8:00 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉండవల్లి : శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీరింగ్ అధికారి సయ్యద్ మక్బుల్ ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డేపల్లి , అల్లంపూర్ మున్సి పాలిటీ కేంద్రాల పరిధిలోని 33 /11 కేవీ అల్లంపూర్ టౌన్. శాంతినగర్ టౌన్ 11 కేవీ శాంతి నగర్ టౌన్ , అలంపూర్ టౌన్ విద్యుత్ సామాగ్రి మార్పుట జరగడం జరుగుతుందని, దీంతో శాంతినగర్ టౌన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు అల్లంపూర్ టౌన్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫర్లు అంతరాయం ఉంటుందని తెలిపారు విద్యుత్వినియోదారులు గమనించి సహకరించాలని కోరారు.

బీజేపీని గద్దెదించాలి

– సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీని గద్దెదించాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జి.గోపాల్ , జిల్లా కన్వీనర్లు వీ.వీ నరసింహ, నాగరాజు, ఆశన్న, రైతు సంఘాల నాయకులు అన్నారు. దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బీజేపీ పాలకులు అమలు చేస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ను విజయవంతం చేయడానికి వాల్ పోస్టర్లు, కరపత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రైతు ఉద్యమ సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలైన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రుణమాఫీ చట్టం, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరణ తదితర హామీలను నెరవేర్చటానికి ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యానికి పాల్పడుతున్న కేంద్ర పాలకులను ఓడించాలని అన్నారు. గత దశాబ్ద కాలంలో బీజేపీ పాలనలో దేశంలో పేదరికం, నిరుద్యోగం, నిత్యా వసరవస్తువుల ధరలు అధికమయ్యాయని అన్నారు. వ్యవసాయాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడానికి నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, రైతు, కార్మిక సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాటాలను తీవ్రతరం చేయాలని కోరారు. అనేక సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి అమలు చేయటానికి పూనుకుంటున్న బీజేపీని గద్దెదించేందుకు కీలక పాత్ర పోషించాలన్నారు. ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ను విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఎడ్లబండ్ల గిరక పోటీలు ప్రారంభం



గట్టు : మండలంలోని ఆలూరు గ్రామంలో ఆంజనేయస్వామి జాతర సందర్భంగా ఆలూరు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల గిరక పోటీలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ సరితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతుల ఆనందం కోసం నిర్వహిస్తున్న ఈ పోటీలు పల్లెల్లో రైతులకు ఎంతో సంతోషం ఇస్తాయని, రైతులకు పెద్దపీట వేయటానికి కాంగ్రెస్ పార్టీ శ్రమిస్తుందని అన్నారు. గద్వాల అభివృద్ధి, రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, అమరవాయి కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్రెడ్డి, అల్వాల రాజశేఖర్ రెడ్డి, తుమ్మల నరసింహులు, మాచర్ల వెంకటస్వామీ గౌడ్, గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ,మల్లెందొడ్డి మద్దిలేటి, పెద్దోడ్డి రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు సత్యనారాయణ , ఆలూర్ రవి, గుడిసె తిమ్మప్ప , ఉల్లపల్లి నర్సింలు, పెద్ద కురువ రామకృష్ణ , గుండ్లకుంట స్వామి , తరికి గోవిందు , పులుకుంట తిప్పన్న, పెద్ద కురువ రాజు, గోవిందు, జేసీబీ దుబ్బన్న, మాల శంకర్ , చిన్న కర్రెన, హన్మంతు ,దేవన గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల నగదు అందజేత



గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో చేతురాళ్ల పోటీలు నిర్వహించారు. సందర్భంగా బల్గేరి గ్రామానికి చెందిన హనుమంతు 100 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానంలో నిలిచారు. దీంతో ఆయనకు పదివేల నగదు, ఐదు తులాల వెండి ప్రదానం చేశారు. అనంతరం ఆయన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని ఇందువాసి వాల్మీకి అధ్యక్షుడు పెద్ద నరసప్ప ఉప్పసర్పంచ్ తిమ్మప్ప, మొద్దు గురుపాద నాయుడు, హనుమంతుని, చమున ఖాన్ దొడ్డి పూజారి చెప్పరాసీ తిమ్మప్ప , మొద్దు రాముడు, గంగం బాయ్ తిమ్మప్ప, మొద్దు రమేష్ , గంగంబాయి చంద్రప్ప, బిచ్చల నర్సింలు, చాకలి నరసింహులు, బి. శంకర్ , గంగంబా షణ్ముఖ నాయుడు, తెలుగు ఆంజనేయులు, కంబి పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రెడ్డికి ఘన నివాళి



ఊట్కూర్ : మక్తల్ మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో గుండెపోటుకు గురై మృతి చెందిన దుకాణం వెంకటరెడ్డి భౌతిక కాయనికి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాటి శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



జోగులాంబ గద్వాలలో..



గట్టులో..

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి ఎం సంతోష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ రితిరాజ్ , జెడ్పీ చైర్పర్సన్ సరిత, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు , ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడుతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృధి కార్యక్రామాలు, సాధించిన ప్రగతిపై ప్రసంగించారు. భారతదేశం గణతంత్ర దేశముగా రూపుదిద్దుకునేందుకు కృషి చేసిన జాతిపిత మహాత్మాగాంధీ ,స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరులకు భారత రాజ్యాంగము కోసం కృషి చేసిన రాజ్యంగవేత్తలకు జోహార్లు అర్పించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. బాలభవన్ విద్యార్థులచే థింసా నృత్యం అలరించింది. సరస్వతి విద్యా మందిర్ విద్యార్థు లచే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్పై నృత్యా ప్రదర్శన ఆకట్టుకుంది.కే.జీ.బీ.వీ బాలికల ఉండవెల్లి విద్యార్థులచే పిరమిడ్స్ ప్రదర్శన , మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన, విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రగతి విద్యాలయం విద్యార్థులు రంగేళీ నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి,ఆర్డీవో చంద్రకళ , జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం పోరాటం ..

భారతదేశంలో సామాజిక, ఆర్థిక , రాజకీయ న్యాయం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాత బస్టాండ్ లోని హమాలీలు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికులు ఏర్పాటుచేసిన గణ తంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ప్రజలందరికీ అందుబాటులో రాలేదని అది కేవలం కొంతమంది అగ్రకులాలు ,పెట్టుబడిదారులకు మాత్రమే అనుకూలంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు . కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలో సామాజిక అసమా నతలు పెరిగాయని, సమాజం వివిధ కులాల మధ్య అంతరాలు పెరిగాయాని అన్నారు. వివిధ వర్గాల మధ్య వైశామ్యాలు ఏర్పడి దాడులు, ప్రతి దాడులు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. దశాబ్దాలుగా రాజకీయానికి దూరంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనారిటీలకు రాజ్యాధికారం అందని ద్రాక్షగానే మిగిలిందని అన్నారు. కార్మిక హక్కును కాలరాస్తున్నారని కార్మిక చట్టాలను సవరిస్తున్నారని కార్మిక వర్గం దయనీయమైన జీవితాన్ని గడుపుతుందని అన్నారు .ఫిబ్రవరి 16న జరగబోయే సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు చెంపపెట్టుగా అత్యధిక కార్మిక కర్షక లోకం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , సహాయ కార్యదర్శి ఉప్పేరు నరసింహ , రంగన్న , బాలు , రామకృష్ణ ,పవన్ ,శ్రీనివాస్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

గట్టు : స్థానిక తహసీల్దార్ , ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాల ,పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రభుత్వ , ప్రైవేటు కార్యాల యాలతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలో గ్రామపంచా యతీలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ విజయ్ కుమార్ , జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు, అధికారులు, సర్పంచులు , ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గొర్లఖాన్ దొడ్డిలో..

ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు వసంత్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ హాజరై జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని మాచర్ల గ్రామంలో గీతం పాఠశాలలో రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలు వేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ తిమ్మప్ప, ఎంపీటీసీ బొజ్జయ్య నాయుడు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ వెంకటన్న గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు,బీఆర్ఎస్ నాయకులు చాకలి నర్సింహులు,ఈడిగ నర్సింహులు, పెద్దరాముడు, పారిశుధ్య కార్మికులు నర్సింహులు, బుజ్జి, తిమ్మప్ప పాల్గొన్నారు.

ధరూర్ : మండలంలోని బూరెడిపల్లిలో సర్పంచ్ బండ్ల జ్యోతి మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయి పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని శక్తి కాంప్లెక్స్ ఆఫీసు వద్ద డీఆర్ శ్రీధర్ జెండా ను ఆవిష్కరించారు. అలాగే జెడ్పీహెచ్ఎస్ వద్ద ఏర్పాటు చేసిన పాఠశాల సలదాతల విగ్రహాలకు డీఆర్ శ్రీహర్ష పూలమాలలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ రంగస్వామి, మహిళా నాయకురాలు, మధుమతి, నాయకులు, సత్యనారాయణరెడ్డి, విజయసింహా రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాజు, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు ,హెచ్ఎం ప్రతాపరెడ్డి, టీచర్లు, ఉప సర్పంచ్ సవరన్న, కురువకిష్టన్న , విలేకర్ రవి , వెంకటేష్ నాయుడు, రాజారెడ్డి , అబ్రహం , రాములు , దేవన్న , మల్లికార్జున్రెడ్డి,వహిద్, ఖాజా మాజీ జెడ్పీటీసీ కర్రెన్న , వార్డ్ మెంబర్లు సంఘా లయ్య , వెంకటేష్ ,పరుశురాం , గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఉండవల్లి : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీసం అధ్యక్షతన ఎంపీడీవో అంజిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అలాగే అల్లంపూర్ చౌరస్తాలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ శాఖ అధి కారులు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజనల్ అధికారి సయ్యద్మగ్బుల్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రావు , మండల విద్యాధికారి శివప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఉండవల్లిలో..



అయిజలో..



అలంపూర్లో..

అయిజ : 75వ గణతంత్ర దినోత్సవ దినాన్ని పురస్కరించుకొని అయిజ పట్టణం పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో ప్రభాత భేరి , వేషధారణలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. అలాగే పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, మున్సిపాలిటీ, సింగిల్ విండో, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ,పట్టణ ముఖ్య నాయకులు, కరస్పాండెంట్ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అలంపూర్ : మండల కేంద్రంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు వద్ద జడ్జీ కమలాపురం కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ గోల్కొండ నరసయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రకళ, పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్, ఎంఆర్సి భవనంలో ఎంఈఓ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ హృదయ రాజు, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మాంటిస్సోరి పాఠశాలలో..

అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కరస్పాండెంట్ కెఎస్ వి. రవిప్రకాష్ గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన అంశాలపై ప్రసంగించారు.



ధరూర్లో..



గట్టులో..



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..

పద్మశ్రీ అవార్డు గ్రహీతను సన్మానించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన దాసరి కొండప్ప ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జడ్పీ చైర్ పర్సన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్, అదనపు జిల్లా కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, ఎస్పీ యోగేష్ గౌతమ్, నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులలో నారాయణపేట జిల్లా వాసికి అవార్డు దక్కడం మనందరికీ ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే అన్నారు. సన్మానం పొందిన దాసరి కొండప్ప తన బుర్రవీణ వాయిద్యంతో గానం చేసి, బలగం సినిమాలోని అయ్యో శివుడా ఏమాయే అనే పాటను పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

బహిరంగ మార్కెట్ ధరనే సొసైటీ చెల్లిస్తుంది : ఎమ్మెల్యే



నర్వ : మండలంలోని ఆయా గ్రామాల రైతులు పండించిన కంది పంటను మండల కేంద్రంలో నీ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేయడం జరుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం నర్వ మండల కేంద్రంలో నీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ శ్రీని వాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్వ మండలంలోని రైతులందరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలనీ, బయట మార్కెట్ ధర అధికంగా ధర ఎంత ఉంటే ప్రభుత్వం కూడా అంతే ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి వైస్ చైర్మన్ లక్ష్మణ్,ఆయా గ్రామాల డైరెక్టర్లు,సర్పంచ్ సంధ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కృష్ణారెడ్డి,నాయకులు పీ. చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ శ్రీనివాసరెడ్డి,శరణప్ప,వివేకవర్ధన్ రెడ్డి,బి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామారెడి



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో సింగారం చౌరస్తా నుంచి పేట పురపు రవీధుల గుండా శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో సభ నిర్వహించారు. సభ కు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బీ నరసింహ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య వక్తలుగా సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామా రెడ్డి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) జిల్లా కార్యదర్శి యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్,సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం), కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీలు పిలుపునిచ్చాయన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించడం, ఫిబ్రవరి 16న గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు, సలీం, జయ,మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కెంచె రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంజలయగౌడ్, నారాయణ,అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ జిల్లా అధ్యక్షుడు రాములు, జిల్లా కార్యదర్శి అంజివ్యవసాయ కార్మిక సంఘం(ఏ ఐ పికే ఎం ఎస్) జిల్లా కార్యదర్శి ప్రశాంత్,ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు రాము , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హాజీ,వెంకట్ రాములు, కొండ నరసింహులు ఉషప్ప, ఉన్నారు రైతు సంఘం మండల అధ్యక్షుడు నారాయణ, చెన్నారెడ్డి రైతు సంఘం(ఏఐకేఎస్) నాయకులు దస్తప్ప,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, గౌస్, వెంకటేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, మైపాల్,అరుణోదయ జిల్లా నాయకులు మల్లేష్, పివైఎల్ జిల్లా నాయకులు నరసింహ తో పాటు తదిదారులు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫార్సుల మేరకు..

కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

- ప్రగతిశీల రైతు సంఘం నాయకులు టేరప్ప



ధన్వాడ : ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలోఎస్కేయం దేశ వ్యాప్త నిరసన కార్యక మంలో భాగంగా ధన్వాడ మండలం పాత పల్లి గ్రామంలో రైతులు ట్రాక్టర్లు బైకులు వాహనాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సంద ర్భంగా రైతులను ఉద్దేశించి ప్రగతిశీల రైతు సంఘం నాయకులు టేరప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారంగా రైతులకు పంటలు గిట్టుబాటు ధరలపై గ్యారెంటీ చట్టం చేయాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లెక్కింపు గిరి సంఘటనలు బాధ్యులైన దోషులను శిక్షించాలని బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు చేయుతకై అప్పులన్నింటిని రద్దు చేయాలని , పంటల బీమా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య వై రాజు , బీరప్ప పీ.కె రాములు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రజాపంథా పార్టీ మండల నాయకులు వై నరసింహ, బీరప్ప రాములు గౌడ్ డబ్బానరసింహులు బండ తిమ్మన్న అందేరి రవి, ఎర్రప్ప, తెలుగు సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : సీఐ

కోస్గి : కళాశాలలో విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కోస్గి సీఐ జనార్ధన్ అన్నారు. శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బాల్యవివాహాలు, పోక్సో, సైబర్ నేరాల నిర్మూలన పై అవగాహన చేపట్టారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఉండాలని,యుక్త వయసులో ఆకర్షణకు గురికారాదని,తమ లక్ష్యం పై దృష్టి పెట్టి కష్టపడి చదువుకోవాలని కోరారు.కళాశాలకు వచ్చి విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు ఐతే వారికి ప్రభుత్వ ఉద్యోగాలు రావు అని తెలిపారు. కళాశాలలో అమాయక విద్యార్థులు ర్యాగింగ్ వల్ల మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకునే వరకు వెళ్తుందని కళాశాలలో, హాస్టల్లో, క్యాంటీన్లలో, బస్టాండ్ ఏరియాలలో నిఘా ఏర్పాట్లను చేపట్టామన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే వారి పై చట్ట ప్రకారం జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి స్కూలు కాలేజీలలో విద్యా ర్థులు టీచర్స్ తో అంటి ర్యాగింగ్ స్కాడ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కళాశాలపై నిఘా ఉంటుందన్నారు. తమ యొక్క తల్లిదండ్రులను కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోరాదని, మైనర్ గా ఉన్నప్పుడు పెళ్లిళ్లు చేసుకుంటే అబ్బాయి పై పోక్సో కేసు నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 193 గుర్తుంచుకోవాలని తెలిపారు. సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు, షీ టీం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ఊట్కూర్ : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మక్తల్ పట్టణంలో వెలసిన వాసవీ కన్యక పరమేశ్వరి దేవాలయంలో మహిళలకు ముగ్గులపోటీలను నిర్వహించారు, మహిళలు ఎంతో ఆసక్తితో పోటాపోటీన ముగ్గులు, రంగవల్లికలు వేశారు, రంగవల్లికలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 2తులాలవెండి,రెండవ బహుమతి తులంవెండి గెలుపొందిన విజేతలకు బహుమతిదాత వర్యారుకళ్యాణం కృష్ణయ్య బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు కట్టా సురేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కర్, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, మేడిశెట్టి త్రివేణి, ప్రత్యూష, అన్నపూర్ణ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

మండలంలోని కొత్తపల్లిలో పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆర్ నరసింహ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ తరగతుల ప్రారంభం



ఊట్కూర్ : జిల్లా వెల్ఫేర్ ఆఫీస్ వారి కార్యాలయం వారి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో 45 రోజులపాటు కిషోర్ బాలికలకు ఉచిత కంప్యూటర్ కుట్టుమిషన్ శిక్షణ తరగతులు మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

వాడవాడలా.. మువ్వన్నెల జెండా


నారాయణపేటటౌన్‌లో..

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన 75వ గణ తంత్ర దినోత్సవ వేడుకలకు కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదాం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 6 గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచి రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం చేరువ కావడంతో మొదలుకొని మిగిలిన నాలుగు గ్యారెంటీల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకువచ్చి 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజల నుంచి నిర్ణీత నమూనాలో దరఖాస్తులను జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో స్వీకరించడం జరిగి ందన్నారు. ఇందులో ప్రజలు గ్రామాలు, మున్సిపాలిటీలలో ఉత్సాహంగా అత్యధిక సంఖ్యలో 1,70, 713 ఇంటి యజమానుల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని ప్రజాపాలన తెలంగాణ గవర్నమెంట్ వెబ్ సైట్ లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా సంక్షేమంలో సరికొత్త అధ్యాయం సృష్టించేల మన తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆసరా పెన్షన్లలో వృద్ధాప్య, వితంతువు, చేనేత, కల్లుగీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి స్త్రీలకు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.2016 చొప్పున, అలాగే వికలాంగులకు రూ.4016 చొప్పున మొత్తం 78,540 ఆసరా పెన్షన్ దారులకు రూ.19.28 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. నారాయణపేట జిల్లాలో మొత్తం 1,40,321 ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు 3,217,992 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. తెలంగాణకు హరితహారం లో భాగంగా 2023 - 24 సంవత్సరంలో 9వ విడత హరితహారంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా 15 లక్షల మొక్కలను నాటడం జరిగిందన్నారు. రైతుబంధు పథకం కింద యాసంగి 2023- 24 సంవత్సరానికి గాను రైతులకు వారి ఖాతాలలో రైతుబంధు నిధులు జమ చేయడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 135 జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ 4 కార్యదర్శులుగా నియమించడం జరిగిందన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా నారాయణపేట పట్టణంలో రూపాయలు 52.72 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే మక్తల్ మున్సిపాలిటీలో 9.71 కోట్లతో, కోస్గి మున్సిపాలిటీలో రూ. 14.60 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. 2019 నారాయణపేట జిల్లా ఏర్పడిన నాటికి జిల్లాలో అటవీ ప్రాంతం 3.621 శాతంగా ఉందని, 2020 నుంచి 2022 వరకు దాదాపు 120.574 లక్షల మొక్కలు నాటడం ద్వారా జిల్లాలో వృక్షశాతం దాదాపుగా 3.0 శాతం పెరిగిందన్నారు. పేద ఆడపిల్లల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా రూ.1,00116 అందిస్తున్నామని, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2023 -24 సంవత్సరంలో జిల్లాలో 31 మంది లబ్ధిదారులకు 31.94 కోట్లను, అదేవిధంగా షాదీ ముబారక్ ద్వారా 2023 - 24 సంవత్సరంలో 374 మంది లబ్దిదారులకు 3.74 కోట్లు అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రూ 11.78 కోట్లు వెచ్చించి 2023 డిసెంబర్ వరకు మొత్తం 1684 వ్యవసాయ సర్వీసులను విడుదల చేయడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ సర్వీస్ లకు 3214 దరఖాస్తులు రాగా 3,097 సేవలు విడుదల చేసినట్లు తెలిపారు. వాణిజ్య సర్వీసులకు మొత్తం 959 దరఖాస్తుల రాగా 885 సేవలను విడుదల చేశామన్నారు. 2023-24 సంవత్సరంలో ఆయిల్ ఫామ్ తోటల పెంపకం కోసం 1,555.83 ఎకరాలలో మొక్కల కోసం రూ. 180.16 లక్షలు, నిర్వహణ ఖర్చులకు రూ. 65. 34 లక్షలు 412 మంది రైతులకు లబ్ధి చేకూర్చబడిందని ఆయన తెలిపారు. ఆయిల్ ఫామ్ పాత తోటల నిర్మాణ ఖర్చులకు 1,082 మంది రైతులకు 4,500.53 ఎకరాలకు రూ 331.83 లక్షల రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో 97 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా క్వింటాలుకు రూ.2,203 చొప్పున మొత్తం 4,91,930 క్వింటాళ్ల వరిని 8,181 మంది రైతులతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2023 -24 సంవత్సరానికి 100 శాతం సబ్సిడీపై భూత్పూర్ రిజర్వాయర్, సంగం బండ రిజర్వాయర్, జూరాల బ్యాక్ వాటర్, 648 చెరువులు, 522 కుంటలలో 169.54 చేప పిల్లలను వదలడం పూర్తయిందన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గత సంవత్సరం మొత్తంగా 3,813 మంది గర్భిణీలలో 1,634 మందికి సిజరియన్ కాన్పులు, 2,017 సాధారణ కాన్పులు చేయడంతో పాటు, 100 పలకల చిన్నపిల్లల ఆసుపత్రిలో 4,859 మంది చిన్నారులకు వైద్యం అందించడం జరిగిందన్నారు. అలాగే 2,505 మంది నవజాత శిశువులకు వైద్యం అందించడం జరిగిందని, ఇవే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో 550 సర్జరీలు, 61 మందికి ఎముకల ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని అందులో భాగంగా నారాయణపేట జిల్లాకు 59 పల్లె దవాఖానాలు ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. అందులో 33 పల్లె దవాఖానాలకు నూతన భవనాలు మంజూరయ్యాయని, 15 పల్లె దవఖానలు బోనాలు నిర్మించి ప్రారంభించడం జరిగిందని, మిగతా 18 పల్లె దవాఖానాల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 5,215 గర్భవతులకు, 4,797 మంది బాలింతలకు ఒకపూట సంపూర్ణ భోజనం అంగన్వాడీ సెంటర్ల ద్వారా ఇవ్వబడుతుందన్నారు. ఇక మన ఊరు- మన బడి పథకం కింద మొత్తం 679 పనుల గాను రూ.2,897.24 లక్షలు మంజూరు కాగా, ఇందులో వివిధ పాఠశాలలకు 540 మరుగుదొడ్లు 51 వంట గదులు 88 ప్రహరీ గోడల నిర్మాణాలు వివిధ దశలలో ప్రగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. వివిధ పథకాలలో మంజూరైన 160 గ్రామపంచాయతీ భవనాలకు గాను 44 భవనాలు పూర్తయ్యాయని 116 ప్రగతిలో ఉన్నాయన్నారు. ఐడి ఓ సి స్కీం కింద సమీకృత జిల్లా అధికారుల కార్యాలయాలకు, వసతికి రూ. 55 కోట్లు మంజూరు చేయ బడినవని, పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నేత కార్మికుల కోసం నేతన్నకు భీమా పేరున పథకాన్ని ప్రవేశపెట్టి ఈ పథకం కింద ఇప్పటి వరకు 1,0 44 మంది చేనేత /అనుబంధ కార్మికులు నమోదు అయ్యారని, వారిలో 6 మంది చేనేత కార్మికులు మరణించగా వారి నామినీలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం 30 లక్షల డబ్బులు మంజూరు అయ్యాయన్నారు. వీటితో పాటు నారాయణపేట జిల్లాలో శాంతి భద్రత కల్పనలో భాగంగా పోలీస్ శాఖ నుంచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి రూ 2.79 కోట్లతో ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం, నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి మంజూరైన 2.79 కోట్ల నిధులతో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఇక నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భవన ఇతర నిర్మాణ రంగాలలో పని చేస్తున్న 2,551 మంది కార్మికులను గుర్తించి వారికి భవన ఇతర నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మహోన్నతి కోసం మనమంతా కంకణ బదులు కావాలని కలెక్టర్ కోరారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న స్వాతంత్ర సమరయోధులు, పార్లమెంట్ సభ్యులు, జడ్పీ చైర్ పర్సన్, శాసనసభ్యులు, ఇతర స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, పాత్రికేయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ హర్ష ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు జిల్లా కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ వనజ, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి, ఆర్డీవో రామచంద్రనాయక్, మున్సిపల్ చైర్ పర్సన్, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జెండావిష్కరణ

నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్ కుమార్ (రెవెన్యూ) ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ ముందు అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ పోలీసులు గౌరవ వందనాన్ని స్వీకరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది అదనపు కలెక్టర్ కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్, జెడ్పీ సీఈవో శైలజ, డిప్యూటీ సీఈఓ జ్యోతి, కలెక్టరేట్ ఏవో నర్సింగ్ రావు, డిఆర్డిఓ గోపాల్ నాయక్, డీపీఓ మురళి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ ఓ రషీద్, సీపీఓ గోవిందరాజన్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణమాచారి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని కన్యాకుమారి, ఫిషరీస్ అధికారి రానా ప్రతాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సంబురాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వంతో పాటు అందరికీ న్యాయం అందించాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున జరుపుకునే ఈ పండుగను ప్రజలందరు సగర్వంగా జరుపుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను, దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన మహనీయులను గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్, ఎంపీటీసీ బాలామణి బాలరాజ్, పంచా యతీ కార్యదర్శి నవిత గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, సంధ్య, అక్షిత పాల్గొన్నారు. లక్ష్మీపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జెడ్పీ చైర్ పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్, పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నిక రెడ్డి, డీఈఓ అబ్దుల్ ఘని చేతుల మీదుగా యాదగిరి జనార్దన్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

క్రిష్ణా : గ్రామ అభివృద్దే ధ్యేయంగా గ్రామ పంచాయతీ సిబ్బందిలు అందరం కలిసి పనిచేశామని క్రిష్ణా మండల హిందూపుర గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. మండలంలోని హిందూపూర్ గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా వందనం కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీలో నిర్వహించి, ఉప సర్పంచ్ సద్దామ్ హుస్సేన్, వార్డు మెంబర్లను, మల్టీపర్పస్ వర్కర్లను శాలువా పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో గ్రామానికి వచ్చిన నిధులతో మౌలిక వసతులు సదుపాయాలను కల్పిం చడంతో పాటు అన్ని వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మా ణానికి కృషి చేశామని, మరో హాస్పిటల్ బిల్డింగ్ పురోగతిలో ఉందని ప్రభుత్వం నుంచి ప్రజలకు వచ్చే సంక్షేమ ఫలాలను అందించడంలో సఫలమయ్యామని తెలిపారు, ఈ ఐదేళ్లలో ఏ సమస్యలు తలెత్తకుండా సాఫీగా గ్రామ అభివృద్ధికి సహకరించిన వార్డు మెంబర్లకు మల్టీ పర్పస్ వర్కర్లలకు ధన్యవాదాలు తెలుపుతూ సత్క రించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివశంకర్, వార్డ్ మెంబర్లు, మల్టీపర్పస్‌కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్వ : మండలకేంద్రంతో పాటు మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రభుత్వ , ప్రభుత్వేతర కార్యాలయాలు, విద్యాసంస్థలు, కాలనీల్లో జాతీయ పతాకావిష్కరణ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జయ రాములు, సొసైటీ దగ్గర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై కుర్మయ్య,ప్రాథమిక పాఠశాల వద్ద పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం మల్లేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు , ప్రైవేటు పాఠశాలల దగ్గర జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా రాయికోడు గ్రామంలో అంబే ద్కర్ దగ్గర ఆ సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తో కలిసి జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశీల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ తాయన్న గౌడు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు ఎం.రాము గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్,కే ఎన్ స్వామి,గొల్ల మల్లేష్, నారాయణరెడ్డి, కే రఘు,పి ఆనంద్, ఖలీల్, సావిత్రీబాయి పూలే, జ్యోతి రావు పూలే విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు కే శ్రీనివాసులు, పీ. రవి కుమార్, మ్యాతరీ గోపాల్, ఎం రామాంజనేయులుగౌడ్,రవి కుమార్, ఆనంద్ మేస్త్రి, యువకులు మ్యాతరీ చెన్నప్ప,కే అనిల్, బీ. శివ శంకర్,కే అశోక్, మేతరి లక్ష్మణ్, విశ్వ నాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మరికల్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ జెండాను ఆవిష్కరించారు. నూతన గ్రామ పంచాయతీ భవనం దగ్గర గ్రామ సర్పంచ్ కే గోవర్ధన్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు జెండాను ఆవిష్క రించారు. యువక మండలి కార్యాలయంలో అధ్యక్షులు రవి కిరణ్ జెండావిష్కరణ చేశారు. మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర, వాణిజ్య సంఘం కార్యవర్గ సభ్యులు జెండా ఆవిస్కరణ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం మహిళా సమైఖ్య కార్యాలయం, దగ్గర జండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, అధికారులు, అనాధికారులు. విద్యార్థులు, మరికల్ పురవీధుల గుండా వేషధారణతో, స్వాతంత్ర దినోత్సవ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు మరికల్ ఇందిరా గాంధీ చౌరస్తాలో వివిధ రకాల విన్యాసాలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను ఆకట్టుకున్నారు. ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఊట్కూర్ : మండలంలో గణతంత్ర దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి .తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ శి వ శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్ఐ గోకిరి స్థానిక గ్రామ పంచాయతీ భవనం దగ్గర స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి తదితర ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు పాఠశాలలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఆయా కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏఓ గణేష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు గ్రామాలలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కు శంకర్ లింగం రవి మల్లెపల్లి అశోక్ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్ పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాబ్ కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఆయా కార్యక్రమాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మక్తల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా 75 మీటర్ల జాతీయా పథకాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ధన్వాడ : ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లో జరిగిన గురుకుల పాఠశాలల అంతర్ లీగ్.(ISL) రెజ్లింగ్ పోటీలలో గిరిజన పాఠశాలల తరపున పాల్గొన్న నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థి సందీప్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ క్రీడాకారునికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ ఎం. రాజారాం శాలువాతో అభినందించారు. అలాగే ఢిల్లీలో జాతీయస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య అండర్ 14 ఇయర్స్ నెట్ బాల్ టోర్నీ లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి విజేతలుగా రెండో స్థానం లో నిలిచిన సిద్దు అశోక్ పరమేశ్ లను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. సురేష్ రావు,నాగమణి, కోచ్ రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు.


మరికల్‌లో..


క్రిష్ణలో..


ధన్వాడలో..


నర్వలో..


ఊట్కూర్‌లో..